# నాగవంశం సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్

**ఆఫీస్: డోరు నెం:41-30/2-34, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ-530013.**

---

తేది:23-07-2020.

**మహారాజశ్రీ గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు**
**శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి దివ్యసముఖమునకు**

అయ్యా!

**విషయం:- "నాగవంశం" కులమునకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయుట కొరకు.**

*****

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల జనాభా కలిగిన నాగవంశీయులు అత్యధికముగా ఉత్తరాంధ్ర జిల్లాలలోను, విజయవాడ మరియు ఉభయ గోదావరి జిల్లాలలోను నివసించుచున్నారు. స్వాతంత్రము వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య, ఉద్యోగ, వ్యాపార మరియు ఆర్థికాభివృద్ధిలో నాగవంశీయులలో బహు స్వల్పము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నాగవంశీయులను BC-D గ్రూపులో వ్యవసాయ కూలీలుగా గుర్తించినది. BC-D గ్రూపులోని ఇతర కులాలతో పోటీ పడలేక విద్య మరియు ఉద్యోగ విషయాలలో అత్యంత వెనుకబడిపోయి ఉన్నాము.

దీని విషయమై గత ప్రభుత్వములకు గత 40 సం॥ల నుండి నాగవంశం కులమునకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయవలెనని మరియు BC-A గ్రూపునకు మార్చమని ఎన్నో విజ్ఞప్తులు చేసియున్నాము. అనేక B.C. కమిషన్‌లకు, ముఖ్యమంత్రులకు విజ్ఞప్తులు చేసియున్నాము. ఇటీవల తమ ప్రభుత్వము 50 వేల జనాభా కలిగిన వెనుకబడిన కులాలకు ప్రత్యేక కార్పోరేషన్లును ఏర్పాటు చేసినారు. కావున మా కులమునకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తారని ఆశిస్తూయున్నాము. ఏ విధంగా, ఏమాత్రం సారూప్యత లేని, రెండు కులాలను, నగరాలు (ఇటీవల వెనుకబడిన తరగతులలో చేర్చిన) మరియు నాగవంశం కులంను, నాగవంశీయుల అభిమతాలకు వ్యతిరేకంగా, ఒక కార్పోరేషన్‌గా గత ప్రభుత్వము ఏర్పాటు చేసినది. నాగవంశీయుల మనోభావాలను దెబ్బ తీసినది.

గత ప్రభుత్వము చేసిన సంయుక్త కార్పోరేషన్‌ను సవరించి వై.ఎస్.ఆర్.సి.పి. అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు నాగవంశీయుల మనోభావాలను గౌరవించి, నాగవంశీయులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తారని ఆశిస్తూయున్నాము. ఇప్పటివరకు మేము ఈ క్రింది కమిషన్‌లకు విజ్ఞప్తి చేసియున్నాము.

1. మురళీధరరావు, B.C. కమిషన్‌కు
2. జస్టిస్ పుట్టుస్వామి B.C. కమిషన్‌కు
3. జస్టిస్ దాళ్వాయి సుబ్రమణ్యం B.C. కమిషన్‌కు
4. జస్టిస్ K.L. మంజునాథన్ B.C. కమిషన్‌కు
5. శ్రీ Y.S. జగన్మోహన్ రెడ్డి గారు మరియు శ్రీమతి Y.S. షర్మిల గార్ల పాదయాత్రలో అన్ని జిల్లాలలో నాగవంశీయులు చేసిన విజ్ఞప్తులు.
6. 2014 మరియు 2019 ఎన్నికలలో అత్యధికంగా నాగవంశీయులు వై.ఎస్.ఆర్. పార్టీని సమర్ధించి యున్నారు.

గిరిజన లక్షణాలు ఉన్నప్పటికీ వెనుకబడిన తరగతుల జాబితాలో "D" గ్రూపులోనే నాగవంశం కులస్తులు ఉన్నారు. వీరి కట్టూ బొట్టూ వేషధారణ కూడా ప్రత్యేకంగానే కనిపిస్తుంది. ముక్కుకు కమ్ములు, అడ్డుగమ్మి, చెవులకు కొనకమ్మలు, నాగజోడు, కాళ్లకు అందెలు కడియాలు ధరించడం నాగవంశ స్త్రీల ఆచారం. నాగరికత అభివృద్ధి చెందినా, మా జీవన విధానంలో ఇప్పటికీ మార్పు లేదు. గిరిజనుల మాదిరిగానే గ్రామాలకు దూరంగా సమూహాలుగా జీవిస్తున్నాము. కనుకనే మేము విద్యకు దూరమయ్యాము. ఫలితముగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లినా, పాఠశాలలకు వెళ్లి విద్యావంతులైన వారి సంఖ్య కూడా అతి తక్కువే. ఆది నుంచి వ్యవసాయ కార్మికులుగా జీవించటంలో వీరిలో ఆర్థికంగా ఎదిగిన వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. 72 సం॥ స్వాతంత్రానంతరం ఇప్పుడు వెనక్కు తిరిగి చూస్తే వీరి పక్షాన నిలించేందుకు ఒక్క ప్రజా ప్రతినిధి కూడా కనిపించడు. ఇక మా గురించి మాట్లాడేదెవరు? మా హక్కుల కోసం పోరాడేదెవరు?

కోస్తా ఆంధ్రాలో నాగవంశ వ్యవసాయ కార్మికులుగా మరియు అసంఘటిత కార్మికులుగా స్థిరపడ్డవారే. ఉత్తర కోస్తా జిల్లాల్లో జాతీయ రహదారి, రైల్వే లైన్లు, నీటి వనరులకు, చాలా దూరంగా స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. కనుకనే బడి ముఖం చూసినవారు లేరు. దేశానికి స్వాతంత్ర్యాం వచ్చిన తర్వాత అణగారిన కులాల్లో ఎంతో కొంత అభివృద్ధి కనిపించినప్పటికీ నాగవంశీయులు మాత్రం అటువంటి లక్షణాలు మచ్చుకైనా కనిపించకపోవటం దురదృష్టకరం. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువగా నివసిస్తుంటారు. ఉభయ గోదావరి, కృష్ణా, ఖమ్మం, గుంటూరు జిల్లాల్లో కనిపిస్తారు. ఆ విధంగా వలసలు పట్టినప్పటికీ నాగవంశం కులస్థుల ఆర్థిక, సాంఘీక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బాగా వెనుకబడి ఉన్నారు. 72 సం॥లలో మా

వాణిని వినిపించేందుకు ఒక్క ప్రజా ప్రతినిధి కూడా లేకపోవడం గమనర్హం. కనుకనే నేటికి వీరు అభివృద్ధికి ఆమడ దూరంలోనే జీవిస్తున్నారు. పట్టణాలకు వలస వెళ్లినవారు తమ స్వస్థలాల్లో ఉన్న రక్త సంబంధీకులను, వెన్నంటి పుట్టిన వారినో, చిన్న నాటి స్నేహితులనో కలవాలంటే ఎర్ర బస్సు దిగాక మైళ్ళ కొద్దీ కాలినడకన నడవాల్సిందే. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతుందంటే ఆశ్చర్యం లేదు. అయినప్పటికీ వ్యయప్రయాసలకోర్చి తమ వారిని చూసుకోవటానికి గ్రామాలకు వెళ్లి, చూసి సంతోషించి తాము పడిన శ్రమంతా మర్చిపోతారు.

**పట్టణాలకు చేరినా.....**

బ్రతుకుదెరువు కోసం వలసలు పట్టి పట్టణాలకు చేరిన నగరవాసుల్లో ఇమడలేకపోతున్నాము. కనుకనే వీరంతా ఎక్కుడున్నా ఒకటిగా జీవిస్తుంటాము. ఎక్కడి వరకో ఎందుకు విజయవాడ నగరానికి వలస వచ్చిన నాగవంశం వారినే పరిశీలిస్తే వారు నివాసానికి ఎంచుకున్న ప్రాంతం ఇంద్రకీలాద్రి పర్వతం! కాలువ కట్టల మీద నివాసం ఉండేవారిని ఏదో ఒక రోజు వారిని అక్కడి నుండి తరలిస్తూ మరో చోట ఇళ్ళ స్థలం కేటాయిస్తారు. గుట్టల మీద ఉండటంతో కనీసం వీరికి అటువంటి అవకాశం కూడా లేదు. ప్రమాదం ముంచుకొస్తే 108 వాహనం కూడా చేరుకోలేని దుస్థితి. అంటే ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు కూడా అందుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఇక వీరి పిల్లలు బాల కార్మికులుగా మారిపోతున్నారు. కుటుంబా పోషించే ఆర్థిక స్తోమత లేకనే వీరు ఇటువంటి నిర్ణయం తీసుకుంటున్నారు. కనుకనే వీరి అభివృద్ధి నేటికీ శూన్యమనే చెప్పాలి. ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయంలో ఈ కులస్థులకు ఎటువంటి సహాయం అందలేదు. వృద్దాప్యం, అంతకు మించి ఎటువంటి సౌకర్యాలు వీరు ప్రభుత్వం నుంచి పొందడం లేదే!

**గ్రూప్–<u>A</u> లోకి మారేనా?**

తమ కులాన్ని వెనుకబడిన తరగతులలోని "D" గ్రూపు నుండి BC-A గ్రూపులోకి మార్చాలని ఎంతో కాలంగా కోరుతున్నారు. వీరిలో 90% కుటుంబాలకు తలసరి ఆదాయం రూ. 11,000/– కంటే తక్కువే. అధికశాతం తెల్లరేషన్ కార్డుదారులే, రేషన్ కార్డులు లేనివారూ ఉన్నారు. ఇక అక్షరాస్యుల సంఖ్య బహుస్వల్పం. ఈ క్రమంలో నాగవంశీయులలో ఉద్యోగులనూ, వ్యాపారులనూ వేళ్ళమీద లెక్కించవచ్చు. మాలో అధికశాతం వ్యవసాయ కార్మికులే. ఈ అంశాలన్నింటినీ ఉదహరిస్తూ ప్రభుత్వానికి విన్నవించుకున్నా ప్రయోజనం చేకూరలేదు. వాస్తవానికి గిరిజనుల జాబితాలోకి మార్చాలని 30 సం॥ల నుంచి ప్రభుత్వానికి విజ్ఞపన పత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుంచి కదలిక లేకపోవడంతో గ్రూపు మార్చాలని కోరుతున్నారు. ముక్కుకు కమ్ములు, అడ్డుగమ్మి, చెవులకు కొనకమ్మలు, నాగజోడు, కాళ్లకు అందేల కడియాలతో కనిపించే నాగవంశ స్త్రీల వేషధారణ చూస్తే BC కులాలలోనూ మనకు ఎక్కడా కనిపించదు. ఈ గ్రామీణ మహిళలను చూస్తే ఎవరైనా గిరిజన యువతి అనుకోవటం ఖాయం.

**నాగవంశీయుల నమ్మకానికి ప్రతీకలు:-**

బ్రిటీష్ వారిపై తొలి తిరుగుబాటు చేసిన ఘనత నాగవంశీయులదే (తేది:09-07-1794). నాగవంశీయుల త్యాగం చారిత్రక నేపథ్యానికి సాక్ష్యం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై పద్మనాభం యుద్ధం తొలి తిరుగుబాటు, మొట్టమొదటి స్వాతంత్ర్య యుద్ధం పద్మనాభం యుద్ధమే. బ్రిటీష్ పాలకుల దుష్టపాలనకు వ్యతిరేకంగా, బ్రిటీష్ వారికి పన్ను కట్టుటకు వ్యతిరేకించి విజయనగరం సంస్థానాధీశుడు శ్రీ పూసపాటి చిన విజయరామ గజపతిరాజు వెంట 300 మంది నాగవంశ సిపాయిలు నిలిచి, వీరోచితంగా పోరాడి, ఎంతో చరిత్రకెక్కిన పద్మనాభం యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. నాగవంశీయులంటే నమ్మకంగా రాజులు ఉండేవారు. మాటకు కట్టుబడి జీవించే నాగవంశీయులు విజయనగరం రాజుల సైన్యంలో కీలక పదవులలో ఉండేవారు.

తేది:09-07-1794న నాగవంశీయుల వీరోచితమైన పోరాటం చరిత్రకెక్కింది. నాగవంశీయులు సమర యోధులు. నాగవంశీయులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అధికంగా ఉండేవారు. నాగవంశీయులలో విద్య తక్కువ కావడంతో అత్యధికశాతం కూలీలుగా జీవనం సాగించుచున్నారు. ఆర్థికంగా నాగవంశీయులు ఎదగలేదనే చెప్పాలి. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి చాలామంది నాగవంశీయులు విజయవాడకు వలస వెళ్లిపోయారు. విజయవాడ మార్కెట్‌లో నాగవంశీయులు ముఠా కార్మికులుగా పని చేయుచున్నారు.

**మా ముఖ్యమై డిమాండ్లు:**

1. నాగవంశం కులమునకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి.
2. నాగవంశం కులమును BC-D గ్రూపు నుండి BC-A గ్రూపునకు మార్చవలెను.
3. నాగవంశం కులమును అత్యంత వెనుకబడిన కులముగా (M.B.C.) లుగా గుర్తింపబడాలి.
4. ఉభయ గోదావరి, కృష్ణా, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లా కేంద్రాలలో నాగవంశం సంక్షేమ భవనములు ఏర్పాటు చేయవలెను.

ధన్యవాదములతో......

ఇట్లు
తమ విధేయుడు


**(రాంభక్త కన్నారావు)**
**మాజీ రాష్ట్ర కార్యదర్శి**
**నాగవంశం సంక్షేమ సంఘం**
**ఆంధ్రప్రదేశ్**
సెల్ నెం:**7780507791**

సూర్య   శనివారం 24 జనవరి 2009

నాగవంశీయుల్ని

# బిసి 'ఎ'లో చేర్చాలి

- ➡ రూ.10 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ➡ సెంట్రల్ సీటు కేటాయించాలి
- ➡ నాగవంశీయుల సంక్షేమ సంఘం



సత్యనారాయణపురం, మేజర్‌న్యూస్

అత్యంత వెనుకబడిన నాగ వంశీయుల్ని గ్రూప్-ఎలో చేర్చాలని నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరి సాయిబాబు, కార్యదర్శి రాంభక్త కన్నారావు కోరారు. నగరంలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నే తలు మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు [illegible] లక్ష ల మంది జనాభా వున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అనేక పథకాలు ప్రవే శపెట్టినప్పటికీ మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. జనాభా లెక్కల్ని కులాల ప్రాతిపదికన సేకరించాలని వారు డిమాం డ్ చేశారు. ఆ దామాషా మేరకు బిసిలకు రిజర్వేషన్ శాతం పెంచాలని, ఈ లోగా కనీసం 35 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బిసి లకు ఈ పాటికే వున్న ఎ,బి, సి,డి వర్గీకరణను పెంచి 10 భాగాలుగా విభజించాలని డిమాండ్ చేశారు. రూ. 10 కోట్ల పెట్టుబడితో నాగవం శీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

కోట్లాది రూపాయలు వ్యయం చేస్తూ నియమించిన బిసి కమిషన్ల వల్ల తమకు ఏ మాత్రం లాభం చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎరుబోతుల రమణారావు,కాంగ్రెస్ కార్పొరేటర్ బొడ్డు అప్పనాయుడు మాట్లాడుతూ బిసి వర్గీకరణ (గ్రూపింగ్) మార్పు విషయంలో సిఫార్సుల నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ దాళ్వ సుబ్రహ్మణ్యం కమిషన్‌ను ఈ నెల 29న కలిసి నాగవంశీయులను బిసి ఎలో కలుపేవిషయమై తమ వాదనను వినిపిస్తామని పేర్కొ న్నారు. ఈ నెల 28వ తేదీన రాజధానిలోని అన్ని రాజకీయ పార్టీల అధి నేతల్ని కలిసి నాగవంశీయులకు కనీసం నాలుగు టిక్కెట్లు కేటాయిం చాలని కోరతామని చెప్పారు.

ముఖ్యంగా తమ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా వున్న శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, విజయనగరం జిల్లాలోని గజపతిన గరం, విశాఖ జిల్లాలోని భీమునిపట్నం, విజ యవాడ సెంట్రల్ నియోజకవర్గాన్ని కేటాయించాలని కోరతామని చెప్పారు. నాగవంశీ యుల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నామాల కాంతారావు, నగర శాఖ కార్యవర్గ సభ్యుడు ఎరుబోతు కనకారావు పాల్గొన్నారు.

ప్రియమైన నాగవంశీయులకు,

నేను వ్రాసిన ఉత్తరములను, మీరు పూర్తిగా చదివి, ప్రతి గ్రామ, మండల, జిల్లా సంఘాల నుండి శ్రీ Y.S. జగన్ మోహన్ రెడ్డి గారు, ముఖ్యమంత్రి వర్యులకు పంపించవలసినదిగా కోరుచున్నాను

ఇట్లు

R. Kanna Rao

23/7/2020

[illegible]